# ఒక్క మెతుకు

-వాలి హిరణ్మయీదేవి

"ఎప్పుడెప్పుడెళ్లి ఎదురింటావిడతో పరిచయం చేసుకోవాలా" అని తెగ ఆరాటంగా ఉంది ప్రభావతికి.

అందుక్కారణం ఆమె భర్త రాఘవ మాటలే.

"ఇదుగో ఆ ఎదురింటావిడతో పరిచయం చేసుకోకు వట్టి గర్విష్ఠి, పొగరుబోతూ. తన్నకై తనొచ్చి మాట్లాడినా బదులివ్వకు. బైట్నుండి బయటికే పంపించెయ్" అన్న వార్నింగే.

ఎలాగోలా గొంతు పెగుల్చుకుని "ఏవండీ మనం కొత్తగా వచ్చాం. ఏదన్నా అవసరపడితేనో..."అని తనడిగితే

"ఆ లోకం గొడ్డుపోలేదులే. మరెవరినైనా సాయమడగొచ్చులే. నన్ను కాదని నేను నచ్చలేదని నా ముఖం మీదే చెప్పిన ఆ మనిషికి ఒకరికి ఉపకారం చేసే మనసుంటుందా అసలు" అనేశారు చటుక్కున.

మామూలుగా అయితే నోరు జారకపోను కానీ పొట్టలో చేరిన మత్తుమందు నిజం మాట్లాడేలా చేసిందప్పుడు.

ప్రభావతికామాట వినగానే మహా ఆశ్చర్యం కలిగింది.

అంత ధైర్యంగా తన మనసులోని మాటను చెప్పి ఈయన బారిన పడకుండా తనని తాను రక్షించుకున్న ఆమె తెలివిని మెచ్చుకోవాలన్పించింది.

అదే సమయంలో జెలసీగానూ అన్పించింది ఈయన్ని చేసుకోకుండా మంచివాడిని కట్టుకుని ఎంతో ఆనందంతో, మరెంతో ప్రశాంతతతో ఆమె జీవిస్తున్నందుకు.

దాంతో రాఘవ ఆఫీస్‌కు వెళ్లింది మొదలు ఆమె దినచర్యను గమనించడమే తన దినచర్యగా మార్చుకుంది.

* * *

ఆమె పొద్దుటే లేచి భర్తతో పాటుగా కాఫీ త్రాగి ఇంటిముందున్న చిన్న తోటలో ఓ గంటపాటు గడిపి వంట ముగించుకొని కూతుర్ని కాలేజ్‌కి పంపిస్తుంది.

ఆ తర్వాత అరగంటకల్లా తయారై భర్తతో పాటుగా వెడుతుంది.

ఇద్దరి ఆఫీసులూ ఒకే దాన్లో ఉంటాయ్ కాబోలు.

సాయంత్రం కూతురు ముందుగా వచ్చేస్తుంది. ఆ తర్వాత ఓ గంటకల్లా ఆమె వస్తుంది.

కూతురితో కలిసి ఇంటిముందున్న తోట పనిచేస్తుంది.

ఆ తర్వాత టీవీ చూడడం, వంట చేయడం చేస్తుంది.

భర్త ఎనిమిదన్నరా, తొమ్మిదికల్లా వస్తాడు. ముగ్గురూ కలిసి లాన్‌లో ఆరోజు జరిగిన విశేషాలు చెప్పుకుంటూ నవ్వుకుంటారు.

భోజనాలయ్యాక భార్యభర్తలిద్దరూ బాల్కనీలో ఓ అరగంట గడుపుతారు. ఆ తర్వాతే లైట్స్ ఆఫ్ అవుతాయి.

ఆదివారాలు తప్పనిసరిగా బైటకు వెడతారు. ఒక్కోసారి తొమ్మిదింటికి వెడితే మళ్లీ రాత్రి తొమ్మిదీ, పదీలోపున వస్తారు.

సెలవురోజుల్లో ఆమె, కూతురూ మాత్రమే ఇంటి పట్టునుంటారు. అతనూ ఒక్కోసారి కన్పిస్తాడు.

నెలకోసారి ఎవరో రిలేటివ్స్ వస్తుంటారు. వాళ్లంతా కలిసి అంత్యాక్షరి ఆడుతూ జోక్స్‌తో నవ్వుకుంటూ సరదాగా గడుపుతూ ఉంటారు.

ఒక్కోసారి సాహిత్యచర్చలు, మరోసారి పాటలు.ప్రభకి వారి జీవిత విధానం చాలా అందంగా కనిపిస్తుంటుంది.

ఎందుకంటే ఆమె కోరుకున్నదీ అలాంటి జీవితమే.

కానీ రాఘవకు పాటలంటే తలనొప్పి. పుస్తకాలంటే చికాకు.

భార్య ఎవరితోనైనా మాట్లాడితే అసహనం, అనుమానం.

'జైలులోని ఖైదీకీ, తనకీ తేడా అట్టే లేదు' అనుకుంటూ బాధపడడం ఆమె వంతు. ఇప్పుడిలా ఎదురింటివాళ్లతో పోల్చుకోవడంతో జీవితం మరింత దుర్భరంగా ఉంది.

అందుకే భర్తకి తెలీకుండా ఆమెతో పరిచయం చేసుకుని, భర్త క్యాంప్‌లకెళ్లినప్పుడేనా వారితో సరదాగా గడిపి ఎంతో కొంత సంతోషాన్ని మూటగట్టుకోవాలని వెర్రి ఆశ.

అందుకే తన ప్రయత్నంగా ఎదురింటామె గార్డెన్‌లోకి వచ్చినప్పుడు స్నేహపూర్వకంగా, చిరునవ్వు నవ్వింది.

అందుకు బదులుగా ఆమె కూడా నవ్వింది. అలా రెండు మూడు నవ్వులయ్యాక ఆమె చెయ్యూపుతూ "రండి" అంది.

ఆ పిలుపుకోసమే ఎదుర్చూస్తున్నట్లుగా వెంటనే వెళ్లి "నమస్తే నా పేరు ప్రభావతి. ఇన్నాళ్ళు విజయవాడలో ఉన్నాం. ట్రాన్స్‌ఫర్ మీద ఈ ఊరు వచ్చాం" అంది.

"ప్రభా అని పిలవచ్చా? నాకు అండీలు,గిండీలు గిట్టవు" అందామె.

"ఓ యస్... పిలవొచ్చు. మరి నేనేమని పిలవాలి మిమ్మల్ని" అడిగింది ప్రభ.

"ఓ సారీ! నా పేరు చెప్పనేలేదు కదూ. నా పేరు వైష్ణవీ. దగ్గరివాళ్లంతా వైషూ అంటారు. రా..ఇలా కూర్చుని మాట్లాడుకుంటాం. మా వారూ, అమ్మాయీ లైబ్రరీకి వెళ్లారు. నేను ఎపిట్రాన్స్‌కోలో జాబ్ చేస్తున్నాను. మా వారు సెక్రటేరియట్‌లో, అమ్మాయి బిటెక్ చేస్తోంది. ఇదిగో ఈ మ్యాగజైన్ చూస్తూండండి టీ కల్పుకొస్తాను. టీ తాగుతూ కబుర్లు చెప్పుకుంటుంటే భలే మజాగా ఉంటుంది" అంటూ ఆమె అంగీకారం కోసం ఎదురుచూడకుండానే కిచెన్‌లోకి వెళ్లింది వైష్ణవి.


టీతో బాటుగా బిస్కెట్స్ కూడా తీసుకొచ్చి ఇచ్చింది.

తాగడం అయ్యాక "ఊఁ...ఇప్పుడు మీ గురించి చెప్పండిక" అందామె.

"నా పేరు చెప్పాగా మావారి పేరు రాఘవరావ్. రైల్వేలో చేస్తారు. నేను జాబ్ చేయడం వారికిష్టం లేదు. అందుకే ఇలా వంటింటి కుందేల్లా మిగిలిపోయాను. మాకు ఇద్దరు బాబులు. వాళ్లచదువు డిస్టర్బ్ కాకుండా ఉండాలని మా అమ్మగారింట్లో ఉంచాం వాళ్లని" అంది ప్రభ.

"అబ్బా పిల్లల్ని వదిలి ఉండడమంటే కాస్త కష్టమే" అంది వైష్ణవి.

అందుకు చిన్నగా నవ్వి ఊరుకుంది ప్రభ.





మనసులో 'నాకూ వాళ్ళక్కడ ఉండడమే ఇష్టం. ఇక్కడే ఉండి వాళ్ల నాన్న పెట్టే కండిషన్స్ భరించలేక వాళ్ళు నలిగిపోవడం చూస్తూ భరించలేక బాధపడడానికికలవాటు పడిపోయాను'అనుకుందామె.

"ఒక్కరే ఉంటారా? టైంపాస్ ఎలా?" అడిగింది వైష్ణవి.

"ఏముంది? ఇంటిపని-వంటపని. ఆ తర్వాత టీవీ చూస్తూ చూస్తూ , ఆ జీడిపాకం సీరియల్స్‌కి అడిక్ట్ అయిపోయాను గత్యంతరం లేక" అంది ప్రభ.

"బుక్ రీడింగ్ అలవాటు లేదా? అదైతే మంచి వ్యాపకం కదా"

"నాకిష్టమే. కానీ మావారికిష్టం లేక ఆ అలవాటుకు స్వస్తి చెప్పాను" అంది ప్రభ బరువుగా.

సాలోచనగా చూసింది వైష్ణవి. అంతలోనే తేరుకుని "మా ఇంట్లో చాలా కాకపోయినా బుక్ కలెక్షన్ బాగానే ఉంది. మీక్కావాలంటే పట్టుకెళ్లొచ్చు. కానీ బహు జాగ్రత్తగా వాపస్ చేయాలి సుమా" అంది వైష్ణవి.

"ఓ అలాగే. పువ్వుల్లో పెట్టిస్తాను" అంది ప్రభ.

"పూలక్కర్లేదు. పుటలు చింపకుండా ఇస్తే చాలు" పెద్దగా నవ్వుతూ అంది వైష్ణవి.

మరికొంతసేపు కూర్చుని తనింటికి వచ్చేసింది ప్రభ. ఎంతో కాలం తర్వాత తన మనస్సెంతో ఉల్లాసంగా ఉన్నట్లు ఆమెకే స్పష్టంగా తెలిసింది.

ఆ ఉల్లాసం సొంతం చేసుకునేందుకు మొదటిసారిగా భర్త మాటల్ని పెడచెవిన పెట్టింది.

★ ★ ★

రాఘవ తరచూ క్యాంప్‌లకెళుతూ ఉండడం వల్ల ప్రభా-వైష్ణవిల పరిచయం పెరుగుతూ వచ్చింది.

"నువ్వంటే నువ్వు" అని పిల్చుకునేంత చనువు ఏర్పడింది.

"వైషూ! నా మనసులో ఎప్పట్నుండో మెదులు

తున్న ఓ ప్రశ్నని అడగనా?'' అడిగింది ప్రభ.

"వైనాట్...షూటిట్" అంది తనదైన ధోరణిలో వైష్ణవి.

"మా వారిని నువ్ గుర్తుపట్టే ఉంటావ్ కదూ'' సూటిగా చూస్తూ అడిగింది.


"పెళ్లివరకూ వచ్చాక నువ్వు రిజెక్ట్ చేశావుట- నిజమేనా?'' అంటూ అర్థోక్తిగా ఆగింది.

"అబ్బో...ఆ విషయం నీకు చెప్పాడంటే ఆశ్చర్యంగా ఉంది. అతని మెంటాలిటీ దృష్ట్యా అతనిదీ చెప్పి ఉండడనుకున్నాను'' అంది మామూలుగా వైష్ణవి.

ఆమె ఊహాశక్తికి మరింత ఆశ్చర్యపడింది ప్రభ. మనసులో మరోసారి ఆమె తెలివిని మెచ్చుకోకుండా ఉండలేకపోయింది.


"నిజమే. మామూలుగా అయితే చెప్పేవారు కాదేమో. మైకంలో మాట జారారులే. అతన్తో పెళ్లి తప్పించుకున్న నువ్వెంత అదృష్టవంతురాలివో ఆ అదృష్టం వెనుకనున్న కారణం తెలుసుకుందామని''

"ఎందుకలా అడుగుతున్నావ్?''



## భాష సమస్య

విక్రమ్‌కి హిందీ సరిగా రాదనే సంగతి తెలుసు కదా! అందుకనే 'అపరిచితుడు' హిందీలో డబ్ అయ్యాక చూసి వస్తున్న హిందీ ఆఫర్లని ఆయన ఒప్పుకోవడం లేదట. 'నా ప్రాధాన్యత అంతా తెలుగు, తమిళ చిత్రాలకే. హిందీ నాకు బాగా వస్తుందనుకున్నప్పుడు, మంచి పాత్ర అయినప్పుడు అక్కడ నటించడానికి ఆలోచిస్తాను' అంటున్నాడు విక్రమ్.




"ఆయన వయసులో మరింత అందంగానే ఉండి ఉంటారు. అప్పటికే జాబ్ ఉంది. ఎంగేజ్‌మెంట్ అయితే సగం పెళ్లయినట్లే అంటారు. అలాంటిది ఎంగేజ్‌మెంట్ అయ్యాక నువ్వాయన్ని ఎందుకు కాదన్నావో తెలుసుకోవాలని'' ఆసక్తిగా అడిగింది ప్రభ.

"ఇప్పుడది అవసరమా? అయినా అడిగావ్ కాబట్టి చెబుతున్నా. అన్నం ఉడికిందో లేదో చూడడానికి అన్నమంతా పట్టి చూడం. ఒక్క మెతుకు పట్టి చూస్తే చాలుగా అలా'' అంటూ నవ్వింది వైష్ణవి.

"ఆఁ..అదే ఏ మెతుకు ఆధారంగానని?'' ఉత్సుకతతో అడిగింది ప్రభ.

దాంతో గడిచిన ఆ గతాన్ని ఆమె కళ్లముందుంచింది వైష్ణవి.

★ ★ ★

"ఏంటి నాన్నా! ఎనీ ప్రాబ్లెమ్? అలా ఉన్నారేం?'' అడిగింది వైష్ణవి టెన్షన్ ఫీలవుతున్నట్లు కన్పిస్తున్న తండ్రి రంగనాథంతో.

"మాకేం కట్నం అక్కర్లేదని అంటేనేగా పెళ్లికి ఒప్పుకున్నది. ఇప్పుడు ఎంగేజ్‌మెంట్ అయ్యాక 'బాల తొడుగుగా' అమ్మాయికి పదితులాల బంగారమైనా పెట్టరా? అని మీ అత్తగారు అంటే "ఎలాగూ అమ్మాయికి ఐదారుతులాల బంగారం ఉండనే ఉందిగా. మిగిలింది కొనిద్దాం. వాళ్లమాట మన్నించినట్లుంటుంది'' అని మీ అమ్మ నన్ను ఒప్పించింది. ఇప్పుడేమో అలకపాన్పు మీద యమహా బండినివ్వాల్సిందే అంటున్నారు. అదేమన్నా పదీ పదిహేను వేల కొచ్చే వస్తువా? ఏమన్నానా? అందుకే ఏం చెప్పాలో తెలీడం లేదు'' అన్నాడాయన బాధగా.

ఆ మాట వింటూనే కోపం ముంచుకొచ్చింది వైష్ణవికి.

"మాకు డబ్బు యావ లేదు. పిల్ల నచ్చిందని ఒప్పుకుంటున్నాం అన్నారుగా. మళ్లీ ఇదేంటట? కుదరదని ఖచ్చితంగా చెప్పేయండి. మొహమాటాలకు పోతే ముందు ముందు చాలా బాధలు పడవలసి వస్తుంది'' ఖచ్చితంగా చెప్పింది వైష్ణవి.

"ఇంతదూరం వచ్చాక ఎలాగమ్మా?''

"ఏం ఇవ్వమంటే పెళ్లి క్యాన్సిల్ చేస్తారా?'' కోపంగా అడిగింది వైష్ణవి.

"వైషూ. ఏమ్మాటలే అవి? మా తిప్పలేవో మేం పడతాంగానీ అలాంటి అశుభపు మాటలు మాట్లాడకు'' అంది తల్లి రమణి కోపంగా.

"అమ్మా.. మీలాంటివాళ్లని బట్టే వాళ్లలా మాట్లాడతారు'' అంది వైష్ణవి.

"ఇంతదాకా వచ్చాక కాదంటే పరువుపోతుందే తల్లీ''

"ఏం పరువు మనదే పోతుందా? వాళ్ల పరువు మాత్రం పోదా?'' వాదించింది వైష్ణవి.

"ఏవండీ నేను మీతోనూ, దానితోనూ మాట్లాడలేను గానీ ఇంకో రెండులక్షలు అప్పు తీసుకురండి. బ్యాంక్‌లో ఇంటి కాగితాలు పెట్టయినా సరే, ఇల్లు అమ్మి అయినా సరే...'' అంది రమణి.

"ఇంటిమీద అప్పు తెస్తే అటు బ్యాంక్‌కి, ఇటు లోన్ తీసుకున్నవాళ్లకీ ఏం జమకడతారు? ఇల్లుఅమ్మితే రెంట్‌కి ఎంత కట్టాల్సి వస్తుందో ఆలోచించావా? ఇప్పుడు నా పెళ్లికి ఇల్లమ్మేస్తారు సరే? తర్వాత తమ్ముడి చదువుకి, ఇంకో చెల్లి పెళ్ళికి ఏం చేస్తారు?'' సూటిగా అడిగింది వైష్ణవి.

"సరేనమ్మా. బండివ్వడం మా వల్లకాదని చెబుతాలే'' అన్నారు రంగనాథం.

"బంగారం కూడా పెట్టమని చెప్పేయండి''

"వాళ్లడిగినవన్నీ కాదంటే ఎలాగమ్మా బంగారం ఎలాగూ ఉంది. తక్కువ పడిందేదో కొంటే సరిపోతుంది. బండంటే ఎక్కువ ధర కాబట్టి కుదరదని చెబుతాను''

"బంగారం ధర చుక్కలనంటుతోంది. ఇక మీదట పిల్ల జీతం మీదేగా దాంతో బంగారం కొనుక్కోండని చెప్పు'' అంది వైష్ణవి.

"జీతమెక్కడ? వాళ్ళింట ఆడవాళ్ళెవరూ ఉద్యోగాలు చేయలేదట ఇంతవ రకూ. కాబట్టి నిన్ను జాబ్ మానేయమంటున్నారు'' అన్నాడు రంగనాథం మెల్లగా.

నిర్ఘాంతపోయింది వైష్ణవి.

"వాళ్ళెవరు? నన్ను జాబ్ చేయొద్దనడానికి. నేనెంత కష్టపడి ఆ జాబ్‌ని సంపాదించుకున్నానో తెలీదూ..?'' కోపంగా అంది వైష్ణవి.

"పోనీలేమ్మా హాయిగా ఇంటి పట్టునుండక ఎందుకొచ్చిన ఉద్యోగాలు? సుఖంగా కూర్చోవచ్చుగా'' అంది రమణి.

"అమ్మా..ప్లీజ్ నువ్వేం మాట్లాడకు. నాన్నా మీరు అతనికి ఫోన్ చేసి చెప్పే యండి. పెళ్లి క్యాన్సిల్ అని. లేదా నేనే చెబుతాను'' ఖండితంగా అంది వైష్ణవి.

"నువ్వెలా మాట్లాడతావో ఏంటో నేను నచ్చచెబుతాగా'' అన్నాడు రంగ నాథం.

* * *

రంగనాథం ఫోనందుకున్న రాఘవ ఆ సాయంత్రం ఆఫీస్ నుంచి వస్తోన్న వైష్ణవిని కలిసి కన్విన్స్ చేయబోయాడు.

వైష్ణవి చాలా సూటిగా చెప్పింది.

తాము ఎలాంటి కట్నకానుకలు ఇచ్చేది లేదని ఉద్యోగం మానే ప్రసక్తి అంతకన్నా లేదని.

"నా భార్య నాకే సొంతం కావాలి. పదిమందిలోకెళ్లి కష్టపడడం దేనికి? నల్గురి కళ్లూ నీమీదే ఉంటాయి. నా మనిషిని నా ఇంట్లోనే సుఖంగా ఉంచాల నుకోవడం తప్పా?'' హర్టవుతూ అన్నాడు రాఘవ.

"సారీ! మీ అభిప్రాయంతో నేనేకీభవించడం లేదు. పదిమందిలో కెళ్లిన ఆడది పరాయిసొత్తవుతుందా? నా ఇష్టాన్ని మన్నించని మనిషితో బ్రతికి అర్థం లేదు. నా వ్యక్తిత్వాన్ని గౌరవించలేని మీతో జీవితాన్ని పంచుకోలేను'' అని చెప్పేసింది.

అంతే-పెళ్లి అలా క్యాన్సిల్ అయింది.

ఆ తర్వాత సంవత్సరం తిరక్కముందే వైష్ణవి తన భావాలను మన్నించిన సురేష్ ఇల్లాలయింది.

* * *

అంతా విన్న ప్రభ నిట్టూర్చింది.

"మా విషయంలోనూ వాళ్ళు ఇలాగే అన్నారు. కానీ అదేంటో నేను నీలా ఆలోచించలేకపోయాను. నీ తర్వాత మాకున్నది తమ్ముడేగా మగపిల్లాడు వాడి బ్రతుకువాడు బతుకుతాడ్లే. వాళ్లడిగినవన్నీ ఇద్దాం అని నాన్న అంటే సరే అన్నాను. జాబ్ మానడం దేనికి? అంటే మా అమ్మా, మీ అమ్మగారిలాగే అన్నది. నిజమే. ఇంత కట్నం ఇచ్చి మళ్లీ నెలనెలా కష్టపడి సంపాదించి వాళ్ల కివ్వడం దేనికనుకున్నానే తప్ప ఆడదానికీ ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాల్సిందే అన్న సంగతి విస్మరించాను. చూశావా నువ్వు సమస్యని ఏ కోణంలో చూశావో గానీ నేను వక్రంగా చూశాను. ఇలా బానిసలా పడి ఉన్నాను'' అంది నిరాశగా.

"ప్రభా! అణిగి ఉన్నంతకాలం మగాళ్లలాగే ప్రవర్తిస్తారు. నువ్వు నీ మన సులోని మాటని, భావాలని సూటిగా తెలియజేయడం నేర్చుకో. ప్రతీదానికీ తలూపడం ఆపేసేయ్'' అంది వైష్ణవి ఆమెకి ధైర్యం చెబుతూ.

"అతని సంగతి నీకు తెలీదు వైషూ''

"చూడు. మగాడిగా తన మాటే చెల్లాలన్న పంతం ఉన్న అహంకారే తప్ప దుర్మార్గుడేమీ కాదుగా. ధైర్యంగా మనం చేయబోయే ప్రయత్నం సగం విజ యంతో సమానం అన్నారు. నీ వంతు ప్రయత్నంగా నువ్ అతన్ని నీ దార్లోకి మళ్లించుకోవాలి. ముందు మీ మధ్య మాటల వారధిగా పిల్లల్ని రప్పించు. అన్నీ నెమ్మది మీద సర్దుకుంటాయ్'' అంది వైష్ణవి ఆమె భుజం తడుతూ.

* * *

ఇప్పుడు ప్రభా రాఘవ ఫ్యామిలీ, వైష్ణవి ఫ్యామిలీ మంచి ఫ్రెండ్స్‌గా మారి పోయారు.

సురేష్ ప్రభావంతో రాఘవ ప్రవర్తనలో ఎంతో మార్పు రావడం. ముఖ్యంగా అతడు తన తాగుడికి స్వస్తి చెప్పడం ప్రభ జీవితంలో ఆనందాన్ని నింపింది.

అప్పుడప్పుడు సరదాగా వైష్ణవి ప్రభని అడుగుతూ ఉంటుంది "మెతుకుని ఇప్పుడైనా సరిగ్గా పట్టి చూస్తున్నావా?'' అని.

★

## అరుదైన 'ఉన్ని' కళ

ఒక్కోసారి మనిషి మేధస్సు అద్భుతమైన చిత్రాలు చేస్తుంది. ఎన్నిర కాల కంప్యూటర్లు వచ్చినా మనిషి మేధస్సును మించి పనిచేయగలవి మాత్రం ఇంకా రూపొందించబడలేదు. కంప్యూటర్ యాంత్రికచర్యలకు, మనిషిలోని విచక్షణ, సృజనాత్మకతకు మధ్యగల వ్యత్యాసం ఇదే. వ్యక్తికళా త్మక హృదయం, యంత్రాల సాయంతో ఎన్నయినా వింతలు చేయగ లవు.

అలాంటి వింత అనదగిన ఓ ఉన్ని వస్త్రం గురించి తెలుసుకుందాం. ఇది వారణాశిలో ఉన్న బైగాన్ ఫ్యాక్టరీలో తయారవుతుంది. ఈ వింత ఉన్ని వస్త్రం ఈ ఫ్యాక్టరీలో ఒక చదరపు అంగుళం స్థలంలో 2600 ముడులు వేసి అద్భుతమైన ఉన్ని వస్త్రంగా తయారవుతుంది. జర్మన్ నిపు ణులు, భారతీయ ఉన్ని నిపుణులు పరిశోధనలు, పరిశ్రమ ఫలితమే ఈ అద్భుత ఉన్ని వస్త్రం. అయితే ఈ కళ గురించి తెలిసినవారు మాత్రం బైగా న్‌మిల్ వర్గాలు అబద్ధం చెబుతున్నాయి. ఆ మిల్లులో తయారయ్యే వస్త్రంలో చదరపు అంగుళానికి మూడువేల ముడుల వరకూ ఉంటాయి అంటున్నారు. అంటే అర్థమైందిగా తమ నైపుణ్యాన్ని ఈ కంపెనీ కప్పిపెడు తోందన్నమాట.

-గోపీనాయక్

